www.nagaranijam.com
PRGI/RNI NO: APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 13 | సంచిక : 252 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 1 సోమవారం, డిసెంబర్2025 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 13 | Issue : 252 | Rangareddy | Editor : Yela.Purushotham | 1 Monday, December 2025 | Pages : 4 + | Price : 3/- |

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

# ఖమ్మం జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆవిర్భాసభలో జస్టిస్ ఈశ్వరయ్య




**ఖమ్మం: (నగర నిజం బ్యూరో), నవంబర్ 30,** ఖమ్మం : ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఖమ్మం జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆవిర్భాసభ నిర్వహించడం జరిగింది . ఈ సభకు ముఖ్యఅతిథిగా మాజీ జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ , జస్టిస్ ఈశ్వరయ్య , బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డా? విశారదన్ మహారాజ్ , తెలంగాణ ఉద్యమకారుడు సీనియర్ జర్నలిస్టు తెలంగాణ విఠల్ లు పాల్గొని మాట్లాడారు . మన ఓటు మనం వేసుకోవడం ద్వారా మన రాజ్యం తెచ్చుకో వచ్చని అన్నారు . అగ్రకుల ఆధిపత్యం వల్ల నక్సలిజం పుట్టిం దని ఆరోపించారు . అందుకే మనకు రాజ్యాంగ ఫలాలు అందలేదని పేర్కొన్నారు . ఓసిల్లో పేదరికం 4 శాతం ఉంటే 10 శాతం రిజర్వేషన్ ఇచ్చారు . కావున చట్టసభలో మన వాళ్ళు ఉంటే మనకు న్యాయం జరిగిందని అన్నారు . భారత రాజ్యాంగం బీసీ ఎస్సీ ఎస్టీ ల బానిస సంకెళ్లను తెంచినది అన్నారు . బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ద్వారా ఖమ్మం రాజకీయ స్వరూపాన్ని మారుస్తుందన్నారు . సామాజిక న్యాయం మన అందరి ఐక్యతతోనే సాధించుకోవచ్చు అన్నారు . బీసీ ఎస్సీ ఎస్టీ ల రాజకీయ మిత్రులు ఎవరు కానీ వారు ఎవరు గుర్తించాలని అన్నారు . బీసీ ఎస్సీ ఎస్టీ లు కలిసి ఉంటేనే రాజకీయంగా ఆర్థికంగా విద్య పరంగా ఎదగవచ్చు అన్నారు . ప్రభుత్వ రంగ సంస్థలను బతికించాలి బలోపేతం చేయాలి . బీసీ ఉద్యోగులను ప్రమోషన్ లో రిజర్వేషన్ కల్పించాలి . కాంట్రాక్ట్ ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలి . రాజకీయ అధికారానికి ఐక్యత ఒకటే మార్గమని సూచించారు . ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల ఉపాధ్యాయుల రాష్ట్ర బాధ్యులు సుంకర శ్రీనివాస్ , సంగమేశ్వర్ , బీసీ హక్కుల సాధన సమితి బాధ్యులు తాటి వెంకటేశ్వర్లు , సంపత్ , బండి నాగేశ్వర రావు , శివన్ , ముత్యాలరావు , రాంబాబు , బాంబ్ షేప్ అధ్యక్షురాలు విజయ కుమారి , మేకల సుగుణ రావు , ఎల్ హెచ్ పి ఎస్ అధ్యక్షులు బానోతు బద్రునాయక్ , బాంబ్ షేప్ ఖమ్మం నుండి సోమల నాయక్ మరియు బీసీ ఎస్సీ ఎస్టీ రాష్ట్ర కన్వీనర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు .

## యువత క్రీడా స్ఫూర్తితో రాణించాలి

**బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి**

**ఎలిమినేడులో ముగిసిన ఈపీఎల్ సీజన్ - 8 క్రికెట్ టోర్నమెంట్**



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 30 ( నగరనిజం ) :** యువత క్రీడా స్ఫూర్తితో రాణించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి అన్నారు. ఆటల పోటీల్లో గెలుపు,ఓటములు సహజం అన్నారు. ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడూ గ్రామంలో మాజీ వైస్ ఎంపీపీ మంచిరెడ్డి ప్రతాప్ రెడ్డి కుమారుడు మంచిరెడ్డి విక్రమ్ రెడ్డి జ్ఞాపకార్థంగా నిర్వహించిన ఈపీఎల్ సీజన్ - 8 క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా టోర్నీలో గెలుపొందిన విజేతలకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి హాజరై బహుమతులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... యువత క్రీడా స్ఫూర్తితో రాణించాలన్నారు. యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించడానికి ఇటువంటి క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. గ్రామీణస్థాయి క్రీడలను ప్రోత్సహించాలని సూచించారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, మానసిక ప్రశాంతతకు ఎంతో దోహదం అన్నారు. క్రీడాకారులకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మాజీ వైస్ ఎంపీపీ మంచిరెడ్డి ప్రతాప్ రెడ్డి, బీఆర్ఎస్వి విద్యార్థి విభాగం అధ్యక్షులు నిట్టు జగదీష్, మాజీ ఉప సర్పంచ్ రాంరెడ్డి, నాయకులు బుట్టి నర్సింహ, రాంరెడ్డి, మహేష్, గడ్డం శేఖర్ గౌడ్, శివారెడ్డి, సతీష్, స్వామి, గిరి, వెంకటేష్, చారి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మ్యానిఫెస్టో దగ్ధం-బీసీ పొలిటికల్ ఫ్రంట్ నాయకులు



**మొయినాబాద్,30 నవంబర్ (నగర నిజం):** కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చనందుకు నిరసనగా బీసీ పొలిటికల్ ఫ్రంట్ ఆధ్వర్యంలో ఆదివారం చిక్కడపల్లిలో కాంగ్రెస్ మ్యానిఫెస్టోను దగ్ధం చేశారు. అనంతరం బీసీ పొలిటికల్ ఫ్రంట్ కన్వీనర్లు అయిలి వెంకన్న గౌడ్, యెలికట్టే విజయకుమార్ గౌడ్. అంబాల నారాయణ గౌడ్లు మాట్లాడుతూ... బీసీల రాజకీయ జీవితాలను నాశనం చేసేందుకే అగ్రకుల పార్టీలు కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు. ఎన్నికల మ్యానిఫెస్టో బీసీల జీవితాలకు బాష్మసుర అస్త్రంగా మారిందన్నారు. కామారెడ్డి డిక్లరేషన్లో 42 శాతం బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయలేకపోయిందన్నారు. ఇప్పుడు జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల్లో 17 శాతం కూడా రిజర్వేషన్ ఇవ్వలేకపోయిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి బీసీలు ఎందుకు ఓటు వేయాలో చెప్పాలి అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్. దుర్గయ్య గౌడ్, బైరు శేఖర్, వి. నాగభూషణం, సింగం నగేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీని సన్మానించిన జర్నలిస్టులు




**రాజేంద్రనగర్,నవంబర్ 30 (నగరనిజం ప్రతినిధి):** టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీని రాజేంద్రనగర్ నియోజకవర్గానికి చెందిన పలువురు జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 3న టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమం నేపథ్యంలో ఆదివారం సాయంత్రం రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ సలీం పాషా శంషాబాద్ లో పర్యటించారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే రంగా రెడ్డి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి మంచర్ల శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా సీనియర్ జర్నలిస్ట్ బొడ్డు మనోహర్, టీయూడబ్ల్యూజే జిల్లా దాడుల నివారణ కమిటీ సభ్యుడు ఏ భీమయ్య, రాజేంద్రనగర్ నియోజకవర్గం అధ్యక్షుడు దామోదర్ రెడ్డి తదితర జర్నలిస్టులు రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ తో పాటు రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ సలీం పాషాను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. డిసెంబర్ 3వ తేదీన జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం టీయూడబ్ల్యూజే తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన రాజేంద్రనగర్ నియోజకవర్గం జర్నలిస్టులకు సూచించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై రాజీలేని పోరాటం చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. చలో హైదరాబాద్ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా నుండి జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలివచ్చేలా యూనియన్ బాధ్యులు కృషి చేయాలని విరాహత్ అలీ పిలుపునిచ్చా.



## కొత్త.పాత.అనే తేడా లేకుండా కలిసికట్టుగా పనిచేయాలి





● **కేఎల్ఆర్ సమక్షంలో భారీగా బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ లో చేరికలు**

**మహేశ్వరం,నవంబర్ 30, (నగరనిజం) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు కార్యకర్తలు నిరంతరం పనిచేయాలని మాజీ శాసన సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మహేశ్వరం మండల పరిధిలోని మహబత్ నగర్ సిరిగిరి పురం గ్రామాల బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా కేఎల్ఆర్ ఆహ్వానించారు. కందుకూరు మండలం దాసర్లపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు సైతం హస్తం గూటికి చేరారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ పార్టీలోకి నూతనంగా వచ్చిన నాయకులకు కచ్చితంగా సముచిత స్థానం కల్పిస్తామని భరోసా కల్పించారు. కొత్త ,పాత , అనే తేడా లేకుండా నాయకులు కలిసికట్టుగా పనిచేసి సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ సూచించిన అభ్యర్థులను గెలిపించుకోవాలని ఆయన సూచించారు. స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ కనుమరుగవుతుందని కేఎల్ ఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. బిజెపికి సరైన నాయకత్వం లేదని ఆయన ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పథకాలు పేదలకు అమలవుతున్నందున పల్లె ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని ఆయన కోరారు. పార్టీ సీనియర్ నాయకులు మద్ది కరుణాకర్ రెడ్డి, శివ పాల్గొన్నారు.



# స్నేహితుడి కుటుంబానికి అండగా "ఆదర్శ" స్నేహితులు

- రూ. 60, వేల ఆర్థిక సాయం అందించిన ఆదర్శ కళాశాల పూర్వ విద్యార్థులు



**మహేశ్వరం, నవంబర్ 30, (నగరనిజం)** : తోటి స్నేహితుడు మరణించడంతో అతడి కుటుంబానికి పూర్వ విద్యార్థులు కలిసి చదువుకున్న కళాశాల పేరుకు తగ్గట్టుగానే ఆదర్శంగా నిలిచారు. కందుకూర్ మండల పరిధిలోని ఆదర్శ కళాశాల పూర్వ విద్యార్థులు తమ తో పాటు చదువుకొని అనారోగ్యంతో ఇటీవల మృతి చెందడంతో స్నేహితుడి కుటుంబానికి అండగా ఉండాలని నిర్ణయించుకున్నారు. మహేశ్వరం మండల కేంద్రానికి చెందిన పుట్లగారి కుమార్ 2005-2006 విద్యా సంవత్సరంలో కందుకూర్ ఆదర్శ కళాశాలలో ఇంటర్ చదువుకున్నాడు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందు తున్న కుమార్ దురదృష్టవశాత్తు ఇటివల మరణించడంతో వారి కుటుంబం తీవ్ర విషాదంలో మునిగింది. ఈ నేపథ్యంలో అదే కళాశాలలో విద్యనభ్యసించిన తోటి స్నేహితులు, ఉపాధ్యాయుల సహాయంతో ముందుకు వచ్చి పుట్లగారి కుమార్ కుటుంబానికి ఆర్థికంగా ఇబ్బందులు ఉండొద్దని అరవై వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందించారు. తమ స్నేహితుడి కుటుంబానికి భవిష్యత్తులో కూడా అండగా ఉంటామని వారు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సామ సురేందర్ రెడ్డి, చింతకింది రవి, గొర్రెంకల రామకృష్ణ, కాకర్ల ప్రభాకర్, జక్కుల రాజు, పెయ్యల మహేందర్, తిరుగమల్ల వీరస్వామి, కాశంశెట్టి బలవంత్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనం..

- అఖిలభారత రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తెలంగాణ రాష్ట్ర సర్పంచులు సంఘం ఉపాధ్యక్షులు మంజుల రవి యాదవ్



**మొయినాబాద్,30 నవంబర్ (నగర నిజం):** 33 సంవత్సరాల తర్వాత ఒక ఐడిపీఎల్ కంపెనీలో పనిచేసిన అప్పటి విద్యార్థులు నేడు సమావేశం జరుపుకోవడం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం ఉపాధ్యక్షురాలు అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంజుల రవి యాదవ్ లు పేర్కొన్నారు. ఆదివారము తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండల పరిధిలోని ఫామ్ హౌస్ లో గత 1992 సంవత్సరంలో బాలనగర్ ఐడిపీఎల్ కంపెనీలో పని చేసిన అప్రెంటిసి విద్యార్థులు 22 మంది గాను 12 మంది పాల్గొని పూర్వ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు ఈ సందర్భంగా వారి వారి కుటుంబ సభ్యుల ఆర్థిక ఉద్యోగ వ్యాపార వాటిని గుర్తు చేసుకుంటూ తోటి సహాయానికి కృషి చేసేందుకు అందరం కలిసికట్టుగా పనిచేసుకుందామని పేర్కొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అఖిలభారత రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముదిగొండ రవి యాదవ్ మాట్లాడుతూ సమాజంలో అందరూ కలిసి మెలిసి ఉన్నప్పుడే అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతామని తెలిపారు 33 సంవత్సరాల తర్వాత కలిసిమెలిసి ఉండడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు ఇలాంటి విద్యార్థులు మరిన్ని సమ్మేళనాన్ని జరుపుకోవాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఆనాటి ఐడిపిఎల్ విద్యార్థులు విశ్వనాథ చారి పరమేశ్వర్ లక్ష్మీనారాయణ శేఖర్ గౌడ్, భూమయ్య శ్రావణ్ శ్రీధర్ యాదగిరి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పాదాచారులకు ఫుట్ పాత్ లేదు



- దారేది?

**సికింద్రాబాద్, 30 నవంబరు (నగర నిజం) :** సికింద్రాబాద్ నియోజకవర్గంలో మిర్జాలగూడ నుండి సికింద్రాబాద్ దిశగా సాగుతున్న ప్రధాన రహదారిలో పాదాచారులు భద్రత లేకుండా ప్రయాణిస్తున్నారు. ఈ






మార్గంలో రైల్వే శాఖ ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టడం వల్ల రోడ్డుపక్కన ఫుట్ పాత్ పూర్తిగా లేకుండా పోయింది. పాదాచారులు నడవడానికి అంగుళ పరిమాణం స్థలం కూడా లేకపోవడంతో రహదారి పై వాహనాల మధ్యే





ప్రయాణించే పరిస్థితి ఏర్పడింది. ఎప్పటికప్పుడు భారీ వాహన రాకపోకలతో ఉండే ఈ రోడ్డుపై చిన్నపిల్లలు వృద్ధులు గర్భిణీలు ఇంటి దూరం కాళ్లపై వెళ్ళాల్సిన ప్రజలు భయాందోళనలో ప్రయాణిస్తున్నారు. మిర్జాలగూడ, శాంతినగర్, న్యూ బ్రిడ్జ్ తుకారం గేట్, లాలాగూడ వర్క్ షాప్, మెట్టుగూడ వైపు వెళ్ళే ప్రజలు ప్రతిరోజూ జీవన ముప్పుతో నడుస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. మూలమలుపుల్లో వాహనాలు అదుపుతప్పి ఢీకొన్న ఘటనలు గతంలో నమోదయ్యాయి. కొన్ని యాక్సిడెంట్స్ ప్రాణనష్టం సృష్టించగా, పలువురు గాయాలతో బతుకు బండిపై నెట్టుకొస్తున్నారు. అయితే ఈ రహదారిపై ఫుట్ పాత్ ఉండి ఉంటే పరిస్థితి పూర్తిగా వేరుగా ఉండేదని ప్రజల అభిప్రాయం. స్థానిక వాసులు జిహెచ్ఎంసి, రైల్వే శాఖ అధికారులు సమన్వయం చేసుకుని తక్షణ ఫుట్ పాత్ నిర్మించాలని డిమాండ్ చేస్తున్నారు. రహదారి మధ్యలో నడుస్తున్న పాదాచారుల భద్రత వెంటనే పరిగణలోకి తీసుకోకపోతే ఎప్పుడైనా పెద్ద ప్రమాదం సంభవించే అవకాశం ఉన్నదని వారు హెచ్చరిస్తున్నారు. తక్షణ చర్యలు చేపట్టకపోతే రాస్తారోకో, ధర్నాలతో ఆందోళనలు చేపట్టి సమస్య పరిష్కారం కోసం పోరాడతామని స్థానికుల స్పష్టం.

# నేడు సీఎం పర్యటన భద్రత ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ:సునిత రెడ్డి ఐపీఎస్






**వనపర్తి జిల్లా: నగర నిజం నవంబర్ 30(ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు)** వనపర్తి జిల్లా ఆత్మకూరు డిసెంబర్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి డిసెంబర్ నేడు 1న వనపర్తి జిల్లా ఆత్మకూరు పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ ,సునిత రెడ్డి ఐపీఎస్. పోలీసు అధికారులను ఆదేశించారు.ఆత్మకూరు పట్టణ కేంద్రంలోని జాతర మైదానం ఆవరణంలో హెలిప్యాడ్ మరియు పీజేపీ క్యాంప్ దగ్గర 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి మరియు కృష్ణ నదిపై బ్రిడ్జి మరియు ఇండోర్ స్టేడియం వివిధ కార్యాలయాలను డిసెంబర్ నెల 1వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు మరియు పలుకార్యక్రమాలాకు వస్తున్న దృష్ట్యా ఆత్మకూరు పట్టణంలో హెలిప్యాడ్, పార్కింగ్, బారికేడింగ్,ఏర్పాట్లను ఆదివారం నాడు జిల్లా ఎస్పీ సునిత రెడ్డి ఐపిఎస్. జిల్లా పోలీసు అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.సిఎం,పర్యటన సజావుగా జరిగేలా శాఖ పరంగా పటిష్ట భద్రత చర్యలు ఏర్పాటు చేయాలని సూచించారు.వి ఐ పి, ప్రజా ప్రతినిధులకు వేరు వేరుగా పార్కింగ్ కు అనువైన స్థలాన్ని గుర్తించాలని తెలిపారు. వాహనాల మూవ్మెంట్ సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని అవసరమైన చోట బ్యారికేడ్ల నిర్మాణాలను చేపట్టాలని సూచించారు. కార్యక్రమం సజావుగా జరిగేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు పోలీసుశాఖకు సహకరించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఇలా అటవీ శాఖ అధికారి, అరవింద్, ఏ ఆర్ అదనపు ఎస్పీ, వీరా రెడ్డి, వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరావు, డిసిఆర్బి డిఎస్పీ,బాలాజీ నాయక్, ఆత్మకూరు సీఐ,శివకుమార్,వనపర్తి సీఐ, కృష్ణయ్య, కొత్తకోట సీఐ, రాంబాబు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్,ఆత్మకూరు ఎస్సై, జయన్న, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కాస్మోపాలిటన్ కాలనీలో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం



- ముఖ్యఅతిథి: కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి




**ఎల్బీనగర్, నవంబర్ 30, (నగర నిజం)** మన్సూరాబాద్ డివిజన్ కాస్మోపాలిటన్ కాలనీలో దీర్ఘకాలంగా నిర్లక్ష్యానికి గురైన బేస్మెంట్ ఓపెన్ గ్రౌండ్ స్థానికుల భద్రత, వినోదం దృష్ట్యా కొత్త రూపంలో అడుగుపెట్టింది. రూ.15 లక్షల నిధులతో చైన్ లింక్ ఫెన్సింగ్, ప్రధాన గేట్లు, బోర్వెల్ డ్రిల్లింగ్, పవర్ బోర్ ఏర్పాటు వంటి కీలక పనులను పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ అభివృద్ధి పనులను జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి స్థానిక సంక్షేమ సభ్యుల సమక్షంలో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం వినాయక మండపంలో కాలనీలో అవసరమైన మరిన్ని సౌకర్యాల కోసం కాలనీ వాసులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, "ప్రజల కోసం అవసరమైన ఏ పని అయినా పూర్తి చేయిస్తానని మరోసారి నిరూపించుకున్నారు." వీకర్ సెక్షన్ కాలనీ & కాస్మోపాలిటన్ కాలనీ మధ్యన ఉన్న పార్క్ రహదారి పంచాయతీ సమస్యను పరిష్కరించినందుకు స్థానికులు కార్పొరేటర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాలనీ వాసుల అభ్యర్థన మేరకు ఓపెన్ ప్లేస్‌లో మూత్రశాలల నిర్మాణానికి వెంటనే ప్రతిపాదనలు పంపిస్తామని, ఇంకా అవసరమైన సౌకర్యాల కోసం కృషి కొనసాగుతుందని నర్సింహ్మా రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రుద్ర లక్ష్మీనరసింహ, గిరిజాల శ్రీకాంత్, గంజి సత్తయ్య, శ్రీనివాసరావు, జ్ఞానేశ్వర్, వనం భాస్కర్, సయుదుద్దీన్, జైహింద్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, శ్రీరామ్ రెడ్డి, రమేష్, శ్రీఖర్, సంతోష్ సహా బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంధ్యపాగ వివాహ వేడుకల్లో నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రజా వైద్యులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్

**వనపర్తి జిల్లా: నగర నిజం నవంబర్ 30(ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు)** కొత్తకోట మున్సిపాలిటీ పరిధిలోని ఆదివారం నాడు ,ఎ టీ ఆర్, కన్వెన్షన్ హాల్- కొత్తకోట సంధ్యపాగ బుచ్చమ్మ సంధ్యపాగ రమేష్ గార్ల ఆహ్వానం మేరకు వారి కుమారుడు ,హైకోర్టు ఏజీపీ, హంసువర్మ రాధిక గార్ల వివాహనికి హాజరై వారికి నూతన వధూవరులను





ఆశీర్వదించి వారికి శుభకాంక్షలు తెలియజేసిన ప్రజా వైద్యులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లాపూర్ వారితో పాటుడాక్టర్ పగిడాల పరమేశ్వర్ రెడ్డి,పోట్టినేని గోపాలకృష్ణనాయుడు.ఎద్దుల స్వాములు,రాకేష్ యాదవ్, పాల్గొన్నారు.

# అవినీతి కాంగ్రెస్ పడగ నీడలో ఆర్మూర్





**ఆర్మూర్, 30 నవంబర్, (నగర నిజం) :** ఆర్మూర్ నియోజకవర్గంలో అవినీతి, అక్రమ వసూళ్లు, బెదిరింపులు ఊపందుకున్నాయని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు మరియు ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. ఆదివారం తన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించిన ఆయన కాంగ్రెస్ ఇంచార్జి పీ. వినయ్ కుమార్ రెడ్డి (పీవీఆర్) అక్రమ వసూళ్లకు పెద్ద నాయకుడై ప్రజలను దోచుకుంటున్నాడని మండిపడ్డారు.వినయ్ రెడ్డి భూమి, ఇసుక మాఫియాలతో పాటు చిన్న వ్యాపారాలపై కూడా మామూలు వసూళ్లు చేస్తున్నారని, గాలి పీల్చినా కప్పం కట్టాల్సిన పరిస్థితి ఆర్మూర్ లో నెలకొంది అని అన్నారు. టిఫిన్ సెంటర్లు నుంచి చికెన్ షాపుల వరకూ కప్పం వసూళ్లు సాగుతున్నాయని, బినామీల సాయంతో వసూళ్ల సునామీ నడుస్తోందని ఆరోపించారు.మునిసిపల్ కమిషనర్ రాజ్ కుమార్ ఏసీబీ వలలో చిక్కడమే దీనికి నిదర్శనమని, ఆసుపత్రులు, రియల్ ఎస్టేట్ సంస్థలు, ఇండ్లు, వెంచర్లు, షాపులను బెదిరించి కోట్ల రూపాయలు వసూలు చేశారని పేర్కొన్నారు. ఆనంద్ ఆసుపత్రి నుండి యాభై లక్షలు, ఆద్య ఆసుపత్రి నుండి ఇరవై లక్షలు, గౌతమీ ఆసుపత్రి నుండి ఇరవై లక్షలు వసూలు చేసినట్లు ఆరోపించారు. మామిడిపల్లి వెంచర్లు, అపార్ట్ మెంట్లు, కొత్త ఇండ్ల నెంబర్ల కోసం కోట్ల రూపాయలు వసూలు చేసినట్లు వివరించారు.పీవీఆర్ ఆధ్వర్యంలో అధికారుల అవినీతి నిర్భందంగా పెరుగుతోందని, పలు రెవెన్యూ అధికారులు, ఎంపీఐ, మునిసిపల్ కమిషనర్ వరకు లొంగిపోయారని పేర్కొన్నారు. ఒక్క కమిషనరే ఇరవై కోట్ల ఆస్తులు కూడబెట్టాడంటే, నాయకులు, మంత్రులు ఎన్ని కోట్లు సంపాదించారో ప్రజలు అర్థం చేసుకోవాలని వ్యాఖ్యానించారు.కాంగ్రెస్ లో అవినీతి పెరిగినా పీసీసీ చీఫ్ మౌనం ఎందుకో ప్రశ్నించిన జీవన్ రెడ్డి, ఇక తానే రంగంలోకి దిగి అవినీతి పరులపై పోరాటం ప్రారంభిస్తానని ప్రకటించారు. అవసరమైతే కేటీఆర్, హరీష్ రావులను ఆర్మూర్ కు రప్పిస్తానని, పీవీఆర్ ఇంటిని అమ్మించి బాధితులకు పంపిణీ చేసే వరకు వెనుదిరగనని హెచ్చరించారు.ఇక నుంచి తన ఇల్లు ప్రజలకు అవినీతి రిపేర్ జనతా గ్యారేజ్ అవుతుందని, బాధితులు ఎప్పుడైనా తనను సంప్రదించవచ్చని చెప్పారు. అవినీతిని ఆపకపోతే కలెక్టరేట్, మునిసిపల్, ఎమ్మార్వో కార్యాలయాల ముట్టడికి సిద్ధమవుతానని, పదివేల మంది ప్రజలతో దండయాత్ర చేస్తానని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఆర్మూర్ పట్టణ అధ్యక్షుడు పూజ నరేందర్, మాజీ జడ్పిటిసి మెట్టు సంతోష్, మాజీ కౌన్సిలర్లు చక్రు, మహేందర్, నాయకులు రాజేశ్వర్ రెడ్డి, పోల సుధాకర్, నచ్చు చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ ఖమ్మం ఆధ్వర్యంలో గీతా జయంతి సందర్భంగా భగవద్గీత 700 శ్లోకాల పారాయణం





**ఖమ్మం: (నగర నిజం బ్యూరో), నవంబర్ 30 ,** విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో గీత జయంతి సందర్భంగా ఖమ్మం నగరంలో నర్తకి సినిమా హాల్ పక్కన ఉన్న శ్రీ మురళీకృష్ణ మందిరంలో భగవద్గీత 700 శ్లోకాల సామూహిక పారాయణం విజయవంతంగా జరిగింది . కనీవినీ రీతిలో ఈ పారాయణంలో 1200 మంది ఏకకంఠంతో మూడు గంటలసేపు కూర్చొని 700 శ్లోకాలు పారాయణం చేయడం చాలా బృహత్తకరంగా జరిగింది . ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నల్గొండ జిల్లా నుంచి కూడా చాలామంది విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు కృష్ణ భక్తులు హిందూ ధార్మిక సంఘాల కార్యకర్తలు ఎంతోమంది పాల్గొని ఈ పారాయణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు . ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ మందిరం చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి , ఆలయ కమిటీ సభ్యులు విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు బోనాల రామకృష్ణ , ధర్మ ప్రసార్ రాణా ప్రతాప్ , సత్సంగ్ ప్రముఖ వనం కిషన్ రావు , కోశాధికారి పసుమర్తి రవి , పరిషత్తు కార్యదర్శి , విభాగ కార్యదర్శి , జిల్లా సంఘటన కార్యదర్శి , ఉపాధ్యక్షులు , గోశాల జిల్లా ప్రముఖ , దుర్గా వాహిని మాతృ శక్తి , మహిళా కార్యదర్శిలు , సత్య సాయిబాబా నిస్వార్థ సేవకులు , తిరుమల తిరుపతి సేవకులు , స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు .



# జర్నలిస్టులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి





- టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ
- శంషాబాద్ లిమ్స్ ఆస్పత్రిలో వి6 రిపోర్టర్ మంచర్ల నర్సింగ్ ను పరామర్శించిన విరాహత్ అలీ, రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి,జిల్లా అధ్యక్షుడు సలీం పాషా
- జర్నలిస్ట్ నర్సింగ్ రావు కు యూనియన్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చిన విరాహత్ అలీ
- జర్నలిస్టుల సంక్షేమం కోసం పోరాటం ఉధృతం చేస్తామని ప్రకటించిన రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ
- డిసెంబర్ 3న తలపెట్టిన చలో హైదరాబాద్ ను జయప్రదం చేయాలని జర్నలిస్టులకు పిలుపు

**రాజేంద్రనగర్,నవంబర్ 30 (నగరనిజం ప్రతినిధి):** ఇది నిర్వహణలో ఒత్తిడికి లోనవుతూ అనారోగ్యం పాలవుతున్న జర్నలిస్టులు తమ ఆరోగ్యాల పట్ల శ్రద్ధ చూపాలని టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ సూచించారు. చాలామంది జర్నలిస్టులు విధి నిర్వహణలో అనారోగ్యానికి గురవుతూ ప్రాణాలు కోల్పోతుండడం, మరికొందరు ఆసుపత్రి పాలవుతుండడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేయాలని నిర్ణయించినట్లు విరాహత్ అలీ ప్రకటించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ కు చెందిన వి6 రిపోర్టర్, టీయూడబ్ల్యూజే సభ్యుడు మంచర్ల నర్సింగ్ రావు ఇటీవల గుండెపోటుకు గురై మొదట స్టార్ బంజారాహిల్స్ ఆస్పత్రిలో చికిత్స పొందారు. ప్రస్తుతం శంషాబాద్ లోని లిమ్స్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారంనాడు టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ సలీం పాషా, ఎలక్ట్రానిక్ మీడియా రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మంచర్ల శ్రీనివాస్, జిల్లా దాడుల నివారణ కమిటీ సభ్యుడు ఏ భీమయ్య, యూనియన్ రాజేంద్రనగర్ నియోజకవర్గం అధ్యక్షుడు దామోదర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు బొడ్డు మనోహర్, మహమ్మద్ మహమూద్ అలీ ఖాన్, ముస్తఫా, నరసింహ యాదవ్, మన్నే మధు కిరణ్, మహేందర్ గౌడ్ తదితర జర్నలిస్టులు శంషాబాద్ లోని లిమ్స్ ఆసుపత్రిని సందర్శించి జర్నలిస్టు నర్సింగ్ రావు ను పరామర్శించారు. నర్సింగ్ సతీమణి మంచర్ల భాను, సోదరుడు మంచర్ల శ్రీనివాస్ తో మాట్లాడి ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. నర్సింగ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన విరాహత్ అలీ..... ఆయన సతీమణి తో పాటు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. జర్నలిస్ట్ నర్సింగ్ రావు కు యూనియన్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. విధి నిర్వహణలో క్షణం తీరిక లేకుండా గడిపే జర్నలిస్టులు తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన సూచించారు. ఇప్పటికే చాలా మంది జర్నలిస్టులు అనారోగ్యానికి గురై ప్రాణాలు కోల్పోతున్నారని విరాహత్ అలీ ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డుల మంజూరు విషయంలో పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన అసహనం వ్యక్తం చేశారు. హెల్త్ కార్డులు, అక్రిడేషన్ కార్డుల తో పాటు ఇళ్ల స్థలాల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై రాజీ లేని పోరాటం చేయాలని నిర్ణయించినట్లు విరాహత్ అలీ ప్రకటించారు. ఈ మేరకు డిసెంబర్ 3వ తేదీన చలో హైదరాబాద్ పేరుతో ఆందోళన కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించినట్లు విరాహత్ అలీ వెల్లడించారు. సమస్యల పరిష్కారం కోసం టీయూడబ్ల్యూ జే తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన జర్నలిస్టులకు పిలుపునిచ్చారు.



# కొమురవెల్లి దేవస్థానం చైర్మన్ పదవి కురుమలకే ఇవ్వాలంటూ నిరసన



**కొమురవెల్లి, 30 నవంబర్, (నగర నిజం) :**కొమురవెల్లి దేవస్థానం చైర్మన్ పదవి కురుమలకే ఇవ్వాలని కోరుతూ కెవైసీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కుండె వెంకటేష్ కురుమ ఆధ్వర్యంలో దేవస్థానం ఈఓ కార్యాలయం ఎదుట ఆందోళన జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాటకు విరుద్ధంగా అగ్రవర్ణాలకు పదవి అప్పగించడంపై కురుమ యువ చైతన్య సమితి నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితిలోనూ కురుమలకు చైర్మన్ పదవి ఇవ్వాలని లేకుంటే భవిష్యత్తులో మరింత ఉగ్రరూపమైన కార్యక్రమాలు చేపడతామని కుండె వెంకటేష్ కురుమ హెచ్చరించారు.ఆందోళనలో రాష్ట్ర హోదాదారులు గొరిగె నర్సింహా కురుమ, ఒగ్గు రాజు కురుమ, మీస సత్యనారాయణ కురుమ, బండ శ్రీకాంత్ కురుమ, ఏంటే శ్రీనివాస్ కురుమ, దెందే బిక్షం కురుమ, రావుల ఐలయ్య కురుమ, మాజీ ఎంపీటీసీ జయరాములు కురుమ, కేమిడి ఉపేందర్ కురుమ, మోటికే ఆంజనేయులు కురుమ తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యంలో పాల్గొన్న ఎమ్మెల్యే (జిఎంఆర్)



**వనపర్తి జిల్లా: నగర నిజం నవంబర్ 30 (ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు)** దేవరకద్ర నియోజకవర్గం : కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో ఏ జి పి హంసు వర్మ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, అనంతరం కొత్తకోట మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు మేస్త్రి శ్రీనివాస్ సోదరుడు ఈశ్వర్ మనవడి డోలారోహణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన దేవరకద్ర ఎమ్మెల్యే .జి. మధుసూదన్ రెడ్డి తదనంతరం దేవరకద్ర మండలం లక్ష్మీ పల్లి వద్ద జనార్దన్ గౌడ్ మనమడి జన్మదిన వేడుకల్లో పాల్గొని, చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే జియంఆర్ ఆయనతోపాటు నియోజకవర్గ సీనియర్ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర స్థాయి భగవత్ గీత పోటీలలో ప్రతిభ కనబర్చిన శ్రీవాణి హై స్కూల్ విద్యార్థిని





**నవంబర్ 30,(నగరనిజం ప్రతినిధి)**హైదరాబాద్ లో భజరంగ్ దళ్-విశ్వహిందూ పరిషత్ వారి ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి భగవత్ గీతా కంఠస్థ పోటీలలో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన శ్రీవాణి పాఠశాల విద్యార్థులు.రాష్ట్ర ఉన్నత స్థాయిలో నారాయణ పేట్ జిల్లా మరికల్ శ్రీవాణి పాఠశాలకు చెందిన కృష్ణవేణి రెండవ స్థానం నిలవడం జరిగింది.గతంలో కూడా పాఠశాలలో ఆధునిక విద్యతో పాటు ఆధ్యాత్మిక విద్యను కూడా అందిస్తున్న శ్రీవాణి పాఠశాల అని మరోసారి రాష్ట్రస్థాయిలో రెండవ బహుమతి సాధించి నిరూపించుకోవడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం పూర్ణిమ వెంకటేశ్వర్లు మరియు ప్రిన్సిపాల్ వినీతమ్మ,ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియచేయడం జరిగింది.

## ఏజిపి హంసువర్మ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మేఘ రెడ్డి



వనపర్తి జిల్లా: నగర నిజం నవంబర్ 30(ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు)కొత్తకోట పట్టణంలోని ,ఏ టీ ఆర్, కన్వెన్షన్ హాల్లో ఆదివారం నాడు వెల్టూర్ గ్రామం పెద్దమందడి మండలానికి చెందిన ఆహ్వానం మేరకు ,ఏ జి పి,హంసవర్మ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వారితోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు పెద్దలు యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## సుల్తాన్ పల్లి పంచాయతీపై కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

- మాజీ సర్పంచ్ యాటకారి సిద్దేశ్వర్ ముదిరాజ్
- కాంగ్రెస్ మద్దతు దారు సర్పంచ్ అభ్యర్థి యాటకారి వెంకటేష్ ముదిరాజ్ కు మద్దతు ప్రకటించిన సిద్దేశ్వర్ ముదిరాజ్





రాజేంద్రనగర్,నవంబర్ 30 (నగరనిజం ప్రతినిధి):ఈసారి గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఘన విజయం సాధించడం ద్వారా సుల్తాన్ పల్లి గ్రామపంచాయతీ పై కాంగ్రెస్ జెండాను ఎగరేస్తామని మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నేత యాటకారి సిద్దేశ్వర్ ముదిరాజ్ విశ్వాసం ప్రకటించారు. కాంగ్రెస్ మద్దతుదారుగా సర్పంచ్ స్థానానికి నామినేషన్ వేసిన యాటకారి వెంకటేష్ ముదిరాజ్ కు ఆయన తన సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సర్పంచ్ స్థానానికి వెంకటేష్ ముదిరాజ్ నామినేషన్ వేసిన నేపథ్యంలో..... సిద్ధేశ్వర్ ముదిరాజ్ ఆదివారం నాడు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తోందని చెప్పారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలే గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతు దారు అభ్యర్థుల విజయానికి దోహదపడతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సుల్తాన్ పల్లి సర్పంచ్ స్థానానికి నామినేషన్ వేసిన కాంగ్రెస్ నేత యాటకారి వెంకటేష్ ముదిరాజ్ కు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని ప్రకటించారు. కాంగ్రెస్ మద్దతు దారుగా యాటకారి వెంకటేష్ ముదిరాజ్ ఘన విజయం సాధించడం ఖాయమని సిద్దేశ్వర్ ముదిరాజ్ ధీమా వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ప్రజా ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ఇస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.

# పెండ్యాల బ్రహ్మయ్య అస్తమయం



- నేలరాలిన ఎర్రమందారం
- కామ్రేడ్ పెండ్యాల బ్రహ్మయ్య మృతి తీరని లోటు
- కామ్రేడ్ పెండ్యాల బ్రహ్మయ్య ఆశయాలను సాధిస్తాం
- సీపీఐ(ఎం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాన్ వెస్లీ
- కామ్రేడ్ పెండ్యాల బ్రహ్మయ్యకు సీపీఐ(ఎం) నేతల నివాళి
- బ్రహ్మయ్య పాడె మోసిన సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ
- ముగిసిన కామ్రేడ్ పెండ్యాల బ్రహ్మయ్య అంత్యక్రియలు



ఇబ్రహీంపట్నం, నవంబర్ 30 ( నగరనిజం ) : కార్మికవర్గ నాయకులు, సీపీఐ(ఎం) పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ పెండ్యాల బ్రహ్మయ్య మరణం పార్టీకి, పేద ప్రజలకు తీరని లోటని సీపీఐ(ఎం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఒక సీనియర్ నాయకుడిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. యాచారం మండలం గాండ్లగూడ గ్రామానికి చెందిన కార్మికవర్గ నాయకులు, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కామ్రేడ్ పెండ్యాల బ్రహ్మయ్య అకస్మాత్తుగా మరణించాడు. ఆదివారం తన స్వగ్రామం గాండ్లగూడలో సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అంత్యక్రియల్లో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు, ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, తదితరులు హాజరై ఆయన యొక్క భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన పెండ్యాల బ్రహ్మయ్య అంతిమయాత్రలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ... సుదీర్ఘకాలం కార్మికవర్గ సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణకు నిరంతరం పోరాటం చేశాడని గుర్తు చేశారు. కామ్రేడ్ బ్రహ్మయ్య ప్రజా సంఘాల్లో, ప్రజా ఉద్యమాల్లో ఎంతో చురుకైన పాత్ర పోషించాడని గుర్తు చేశారు. సీపీఐ(ఎం) పార్టీలో చురుకైన పాత్ర పోషించి, ఎన్నో పోరాటాలు చేశారన్నారు. ఒక మంచి సీనియర్ నాయకులు కామ్రేడ్ పెండ్యాల బ్రహ్మయ్యను కోల్పోవడం అత్యంత బాధాకరమన్నారు. ఆయన మృతి పార్టీకి, కుటుంబానికి, పేద ప్రజలకు అత్యంత తీరని లోటని పేర్కొన్నారు. ఆయన మండలంలోని పలు గ్రామాల్లో పేదలకు ఎన్నో రకాల సేవలను అందించారని గుర్తు చేశారు. కరోనాలాంటి విపత్కర పరిస్థితుల్లో కూడా ఆయన పేదల కోసం కృషి చేశారని అన్నారు. గ్రామ ప్రజలకు తమ సేవలను అంకితం చేశారని తెలిపారు. పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎంతో కృషి చేశారని తెలిపారు. ఎర్రజెండా నాయకత్వాన ఆయన చేసిన పోరాటం, కృషి, త్యాగం ఎనలేనిదని కొనియాడారు. కామ్రేడ్ పెండ్యాల బ్రహ్మయ్య ఆశయాలను సాధిస్తామని పేర్కొన్నారు.

### వామపక్ష ప్రజాతంత్ర, కార్మికవర్గ ఉద్యమానికి తీరని లోటు

కార్మికవర్గ నాయకులు పెండ్యాల బ్రహ్మయ్య మరణం సీపీఐ(ఎం), వామపక్ష ప్రజాతంత్ర, కార్మికవర్గ ఉద్యమానికి తీరని లోటని రైతుసంఘం సీనియర్ నాయకులు పెసరగాయల జంగారెడ్డి అన్నారు. భవన నిర్మాణ కార్మిక, హమాలీ, అంగన్వాడి, అశా, మధ్యాహ్నం భోజన పథకం కార్మికుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేశారని గుర్తు చేశారు. బ్రహ్మయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

### బ్రహ్మయ్య.. పాడే మోసిన సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

కార్మికవర్గ నాయకులు, సీఐటీయూ నాయకులు పెండ్యాల బ్రహ్మయ్య అంత్యక్రియల్లో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల యాదయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, తదితరులు హాజరై పెండ్యాల బ్రహ్మయ్య పాడే మోశారు.

### బ్రహ్మయ్యకు కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల నివాళి

సీపీఐ(ఎం) నాయకులు పెండ్యాల బ్రహ్మయ్యకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యాచారం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ మస్కు నర్సింహ, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కర్నాటి రమేష్ గౌడ్, యాచారం సహకార సంఘం డైరెక్టర్ మక్కపల్లి స్వరూప, యాదయ్య, కొత్తపల్లి మాజీ సర్పంచ్ ఎండీ హాబీబుద్దీన్, వివిధ గ్రామాల ప్రజలు, కార్మికులు, హాజరై పెండ్యాల బ్రహ్మయ్యకు శ్రద్ధాంజలి ఘటించారు.

### ముగిసిన పెండ్యాల బ్రహ్మయ్య అంత్యక్రియలు

యాచారం మండలం గాండ్లగూడలో నిర్వహించిన కార్మికవర్గ, సీఐటీయూ నాయకులు పెండ్యాల బ్రహ్మయ్య అంత్యక్రియలు ముగిశాయి. అంత్యక్రియల్లో సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలు, కార్మికులు, వివిధ గ్రామాల ప్రజలు భారీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, సీపీఐ రాష్ట్ర నాయకులు రవీందర్ చారి, రైతుసంఘం సీనియర్ నాయకులు పెసరగాల జంగారెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భాస్కర్, జగదీష్, కందుకూరి జగన్, ఈ.నర్సింహ, కవిత, జిల్లా కమిటీ సభ్యులు అలంపల్లి నర్సింహ, పెరుమండ్ల అంజయ్య, జంగయ్య, కిషన్, చంద్రమోహన్, రుద్రకుమర్, మండల కార్యదర్శివర్గ సభ్యులు అలంపల్లి జంగయ్య, చందూనాయక్, పీఎన్ఎం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.







## కాంగ్రెస్ మోసాలను ఇంటింటికి ప్రచారం చేద్దాం

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సత్తు వెంకటరమణా రెడ్డి
- తులేకలాన్ గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం



ఇబ్రహీంపట్నం, నవంబర్ 30 ( నగరనిజం ) : అబద్ధాలు చెప్పి ప్రజలను వంచించిన చేసిన కాంగ్రెస్ పార్టీ మోసాలను ఇంటింటికి ప్రచారం చేద్దామని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నం మండలం తులేకలాన్ గ్రామంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రైతులు, మహిళలు, యువత, గ్రామీణ ప్రజలను కాంగ్రెస్ వంచించిందని విమర్శించారు. రైతులకు, కౌలు రైతులకు రైతుబంధు ఎకరాకు 15 వేలు, రైతు కూలీలకు రూ. 12 వేలు ఎగగొట్టిందని చెప్పారు. రుణమాఫీ సగం మందికి మాత్రమే వచ్చిందని, యూరియా కోసం రైతులను అరిగోస పెట్టించారని ఆయన గుర్తు చేశారు. అష్టకష్టాలు పడి పండించిన పంటలను కొనుగోలు చేయలేకపోతున్నారని విమర్శించారు. మహిళలకు తులం బంగారం, నెలకు 2500, వృద్ధులకు 4000 వేలు, వికలాంగులకు 6000, కేసీఆర్ కిట్టు, అమ్మఒడి పథకాలను ఎగ్గొట్టిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని అన్నారు. యేడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, ఐదు లక్షల విద్యా భరోసా కార్డు, జాబ్ క్యాలెండర్ ఉత్తుత్తి హామీలుగా మిగిలిపోయాయని దుయ్యబట్టారు. అన్ని వర్గాలను వంచించిన కాంగ్రెస్ పార్టీకి స్థానిక ఎన్నికలలో తగురీతిలో ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని కోరారు. అనంతరం వివిద పార్టీల కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బుగ్గరాములు, గ్రామశాఖ అధ్యక్షుడు గుజ్జ యాదగిరి, మాజీ సర్పంచులు సత్తు కరుణాకర్ రెడ్డి, బీరప్ప, యాదగిరి, సొసైటీ వైస్ చైర్మన్ సామ రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు వీరయ్య, మహేందర్, బాష, మహేందర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, నరసింహ, అంజన్, నిరంజన్, జగన్, శంకర్, భాస్కర్, జనార్దన్ గౌడ్, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు అల్లిపూర్ విద్యార్థులు తోపారపు అనూష, ఎండి సనా

రాయికల్ నవంబర్ 30 (నగర నిజం) జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తోపారపు అనూష, సనా రాష్ట్రస్థాయి జూనియర్ కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం కిరణ్, పిడి కృష్ణ ప్రసాద్ తెలిపారు. డిసెంబర్ 2 నుండి 4 వరకు నల్గొండ జిల్లాలోని హాలియా లో జరిగే రాష్ట్రస్థాయి జూనియర్ కబడ్డీ పోటీల్లో పాల్గొనున్నట్లు పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE